# దేవుడు తన ప్రజలైన ఇశ్రాయేలీయులకు మంచి ఆజ్ఞలనిచ్చాడు

**ప్రార్థన :** "ప్రభువా, ప్రాచీన చట్టాలను నీవు నీ ప్రజల మంచికోసమే తయారు చేసావని పిల్లలు అర్థంచేసుకొనేట్టు సహాయం చేయి"

పిల్లల వయస్సుకు మరియు అవసరాలకు సరిపోయే కార్యక్రమాలను ఎన్నుకొండి.


**మోషే పది ఆజ్ఞలను అందుకున్నాడు :** పెద్దపిల్లవాడు లేక ఉపాధ్యాయుడు ఇశ్రాయేలీయుల జాతి నిమిత్తం దేవుడు మోషేకు పది ఆజ్ఞలను ఎలా ఇచ్చాడో చదవాలి లేక చెప్పాలి.

ప్రజలు పది ఆజ్ఞలను అందుకొనుటకు దేవుడు వారిని ఎలా సిద్ధం చేసాడో చెప్పండి. (నిర్గమ 19:9–13)

సీనాయి పర్వతంపైన దేవుడు ఏం చేసాడో చెప్పండి (నిర్గమ 19:1–25).

ప్రతి ఆజ్ఞను వివరించండి. (నిర్గమ 20:1–21.)

**ఈ క్రింది పటాన్ని పిల్లలు గీయాలి.** పెద్ద పిల్లలు ఆజ్ఞలు వ్రాయాలి




1. **ఈ క్రింది ప్రశ్నలు అడగండి జవాబులను సూచించే వచనాలు ప్రక్కనే ఇవ్వబడ్డాయి.**

- దేవున్ని కలవడానికి ప్రజలు అక్కడికి వెళ్ళినప్పుడు పర్వతం ఎలా ఉంది? (నిర్గమ 19:18 వచనం)
- పర్వతాన్ని ముట్టుకుంటే ప్రజలకు ఏం సంభవిస్తుంది? (నిర్గమ 19:24)
- పొగతో నిండిన పర్వతాన్ని చూసినప్పుడు ప్రజలకేమనిపించింది? (నిర్గమ 20:18)
- దేవుడు మోషేకు ఇచ్చిన పది ఆజ్ఞలు ఏవి? పిల్లలకు ఎన్ని ఆజ్ఞలు జ్ఞాపకముంటే అన్ని ఆజ్ఞలు వల్లించమనండి.

2. **గలతి 5:18 వివరించండి మీరు ఆత్మచేత నడిపింపబడిన యెడల ధర్మశాస్త్రమునకులోనైన వారు కారు.**

- యేసు మరణించి తిరిగి లేచి, మనలో నివసించడానికి పరిశుద్ధాత్మున్ని పింపించాడు గనుక మనమింకే మాత్రం పాతనిబంధన క్రింద లేము. "మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారుకాదు" అని రోమా 6:14 మనకు హామీ ఇస్తుంది.

- ఇశ్రాయేలు జనాంగానికి ఇవ్వబడిన ధర్మశాస్త్రాన్ని యేసు నెరవేర్చాడు. మత్తయి 5:17



- మనం విశ్వాసం ద్వారా దేవుని కృపచేతనే రక్షించబడ్డాము. ధర్మశాస్త్రానికి కట్టుబడి ఉండడంవల్ల కాదుగాని ఆయన పరిశుద్ధాత్మ యొక్క రూపాంతరపర్చే శక్తివల్లనే మార్పు సంభవించింది. ఎఫెసి 2:8–10.



- క్రొత్త నిబంధనను అనుసరించి, మనం ప్రేమతో యేసు ఆజ్ఞలకు లోబడతామేగాని భయంతో కాదు. "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలు గైకొందురు" అని ఆయన అన్నాడు.

యేసు అనేక విషయాలను ఆజ్ఞాపించాడు. ఆయన ఆదేశాలను ఏడు ఆజ్ఞలుగా ఇక్కడ సంక్షిప్తపర్చాము. అ॥కా॥ 2:37–47లో విశ్వాసులు ఈ ఆజ్ఞలకు లోబడినట్టుగా మనం చూడగలం.

1. పశ్చాత్తాపపడి విశ్వాసముంచి, పరిశుద్ధాత్మచేత నింపబడాలి.
2. బాప్తీస్మం తీసుకోవాలి.
3. ప్రేమించాలి, క్షమించాలి.
4. ప్రభురాత్రి భోజనం ఆచరించాలి.
5. ప్రార్థించాలి.
6. ఇవ్వాలి.
7. శిష్యులను తయారుచేయాలి.

**3. మోషే కథను మరియు పది ఆజ్ఞలను నాటికగా ప్రదర్శించండి**

- ఈ ప్రదర్శనను ఆరాధన సమయంలో ఏర్పాటు చెయ్యాలి. బోధన సమయంలో పిల్లలు ఈ ఐదు పాత్రలు పోషించేలా నేర్పండి.: 1) కథకుడు : కథను సంక్షిప్తంగా వివరించి, ఎప్పుడు ఏం చెప్పాలో జ్ఞాపకం చేయాలి, 2) దేవుని స్వరం, 3) మోషే, 4) పౌలు, 5) ఇశ్రాయేలీయులు (చిన్న పిల్లలు)

**కథకుడు :** క్రొత్త జాతి అయిన ఇశ్రాయేలీయులు, కొన్ని వేల మంది ప్రజలు, నియమాలు విధులు లేకుండా ఎడారిలో సంచరిస్తున్నారు. పరిశుద్ధమైన శాసనాలు అందుకోవాలని దేవుడు వారిని సిద్ధపరుస్తున్నాడు. వారి నాయకుడైన మోషేతో దేవుడు ఏం చెప్తున్నాడో విందాం.

**దేవుని స్వరం :** నిర్గమ 19:9–15 గట్టిగా చదవాలి.

**కథకుడు :** "ఇశ్రాయేలీయులు ఏమంటున్నారో వినండి"

**ఇశ్రాయేలీయులు :** అరవాలి "పర్వతంపై దట్టమైనపొగ చూడండి! – మెరుపులు చూడండి". ఆ ఉరుము నన్ను భయపెడుతుంది! దేవుని దగ్గరికి మనం వెళ్ళలేం చస్తాం"

**కథకుడు :** నిర్గమ 19:16–20 చదవాలి…తర్వాత, దేవుడు మోషేకు ఏం చెప్తున్నాడో వినండి" అనాలి.

**దేవుని స్వరం :** నిర్గమకాండం 19:21 దేవుడు చెప్పిన మాటలను గట్టిగా చదవాలి.

**కథకుడు :** దేవుడు మోషేను పర్వతముపైకి వచ్చి ప్రజల కోసం ఆజ్ఞలను తీసుకొని వెళ్ళమన్నాడని వివరించండి. తర్వాత "దేవుడు మోషేకు పర్వతంపై ఏం చెప్పాడో వినండి" అనాలి.

**మోషే :** ఒక కుర్చీపైకి ఎక్కి "నీవు మమ్మల్ని ఆశీర్వదించునట్లు మేము ఈ ఆజ్ఞలకు లోబడతాం"

**కథకుడు :** గలతీ 5:18లో చెప్పినట్లు "మీరు పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడినవారైతే ధర్మశాస్త్రమునకు లోబడినవారు కాదు" దేవుడు క్రొత్త నిబంధన చేసిన తర్వాత చాలా సంవత్సరాలకు అపొస్తలుడైన పౌలు ఏం చెప్పాడో వినండి.

**పౌలు :** మనలను రక్షించుటకు యేసు చనిపోయెను. ధర్మశాస్త్రము క్రిందలేము. ప్రేమను మట్టి మనము యేసుకు లోబడుతాము.

**ఇశ్రాయేలీయులు :** "ఇప్పుడు మనము దేవుని ఆజ్ఞను మిరదాము!" "మనకిష్టమైన వాటిని చేద్దాం!" "పాపం చేయుదము, దేవుడు విస్తారముగా మనలను ప్రేమించి క్షమించునట్లు!" (అరవాలి)

**పౌలు :** లేదు! లేదు! లేదు! దేవుడు పరిశుద్ధుడు మనం ప్రేమతో యేసుకు లోబడతాం మనం దేవున్ని ప్రేమించాలనీ అలాగే ఒకరినొకరం ప్రేమించుకోవాలనీ ఆయన చెప్పాడు. ఆయన పరిశుద్ధాత్మ మన హృదయాలలో ప్రేమను పుట్టిస్తాడు. మనం ప్రేమగల వారమైతే నరహత్య చేయం, దొంగిలించం, లేదా విగ్రహారాధన చేయం. దేవునికి సంతోషం కలిగించే పనులే చేస్తాం".


**ఇశ్రాయేలీయులు :** (అరవాలి) దేవుడు ఉరుములు, మెరపులు మరియు పొగతో పర్వతంపై దర్శనమిస్తాడా? ఆయన మనకెంతో దూరంలో ఉన్నాడు. ఎంతో పరిశుద్ధుడు మనమాయనను సమీపించలేం. ఆయనతో మాట్లాడాలంటే నాకు భయమేస్తుంది.

**పౌలు :** లేదు! లేదు! లేదు! నూతన నిబంధన ద్వారా దేవుడు ఎంత మాత్రం దూరంగా లేడు. ఆయన మనమధ్య నివసిస్తున్నాడు. తండ్రితో మాట్లాడినట్టుగా మనమాయనతో మాట్లాడవచ్చు. ఇప్పుడు ఆయనతో మాట్లాడడానికి ఏ మాత్రం భయపడనవసరంలేదు.

**కథకుడు :** ప్రదర్శన అయిపోయిన తర్వాత అందరికి వందనాలు చెప్పాలి. పిల్లలు పెద్దలను ప్రశ్నలడగవచ్చు. (పిల్లలు రెండవ భాగంలోని ప్రశ్నలను పెద్దలను అడగడానికి సిద్ధం చేయండి)

**చర్చ :** ధర్మశాస్త్రానికి మరియు ఇప్పుడు మనం యేసుకు లోబడుత్ను విధానానికి భేదమేమిటో పిల్లలనడగండి. (పిల్లలు ఉదాహరణలు చెప్పేలా చూడండి)

పొగతో కప్పబడిన పర్వతం యొక్క పటం గీయండి. పిల్లలు కూడా దాన్ని చూస్తూ పటం గీయాలి. ఆరాధన సమయంలో పిల్లలు తమ పటాలను పెద్దలకు చూపిస్తూ అది దేవుని పరిశుద్ధతను చూపిస్తుందని వివరించాలి.



**కంఠత వాక్యం :** మత్తయి 7:12

**కవిత :** కీర్తన 19:7, 10 మరియు 11 వచనాలను ముగ్గురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం కంఠతా చెప్పాలి.

**ప్రార్థన :** దేవా నీవు పరిశుద్ధుడవు మా పాపాలను నీవు అసహ్యించుకొంటావు. మేము పశ్చాత్తాపపడి యేసులో పాపక్షమాపణ పొందగలుగునట్లు మా పాపాలను మాకు చూపించినందుకు వందనాలు. ధర్మశాస్త్రం మమ్మల్ని బలవంతపెట్టినందుకు కాదుగాని, మేము నిన్ను ప్రేమిస్తున్నందువల్లనే నీకు లోబడడానికి ఇష్టపడుతున్నాం.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net